జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 16-7-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 397 పేజీలు: 4 వెల : రూ.7

# కేసులు.. పెండింగ్!



* జిల్లాలో పెరిగిపోతున్న కోర్టు కేసుల భారం
* అధికారుల అలసత్వంతో ప్రజలకు న్యాయం ఆలస్యం
* 1,271 పెండింగ్ కోర్టు కేసులకు 315 పరిష్కారం
* అత్యధికంగా శ్రీకాకుళం మండలంలోనే

**శ్రీకాకుళం, జూలై 15 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వ శాఖల నిర్లక్ష్యం కారణంగా కోర్టు కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. చిన్న చిన్న సమస్యలు కూడా న్యాయస్థానాల వరకు వెళ్లడం, వాటిపై అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో ప్రజలకు న్యాయం ఆలస్యమవుతోంది. దీనివల్ల న్యాయవ్యవస్థపై కూడా తీవ్ర ఒత్తిడి పడుతోంది. జిల్లాలో ప్రస్తుతం 1,271 కోర్టు కేసులు పెండింగ్‌లో ఉండగా, కేవలం 315 కేసులకు మాత్రమే పరిష్కారం లభించింది. పెండింగ్‌లో ఉన్న కేసుల్లో శ్రీకాకుళం మండలంలోనే అత్యధికంగా 84 కేసులు ఉన్నాయి. వీటిలో 43 కేసులు పరిష్కారమయ్యాయి, కానీ 47 కేసులకు మాత్రమే కౌంటర్‌లు సమర్పించారు. ఇంకా 12 కేసులకు సంబంధించిన అనుగుణ నివేదికలు సమర్పించాల్సి ఉంది. ప్రధాన కార్యాలయమైన కలెక్టరేట్‌లో కూడా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కలెక్టర్ కార్యాలయానికి సంబంధించిన 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో కేవలం 8 కేసులకు మాత్రమే కౌంటర్ సమర్పించారు. మరో 28 కేసులకు సంబంధించిన అనుగుణ నివేదికలు సమర్పించాల్సి ఉంది. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో 54 కేసులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 21 మాత్రమే పరిష్కారమయ్యాయి. మున్సిపల్, వ్యవసాయ, నీటి వనరుల, విద్యాశాఖ వంటి ఇతర శాఖల్లోనూ ఇదే విధమైన అలసత్వం కొనసాగుతోంది. మొత్తం 632 కేసులకు అనుగుణ నివేదికలు సమర్పించాల్సి ఉండగా, కేవలం 476 కేసులకు మాత్రమే వాటిని సమర్పించారు. మిగిలిన 156 నివేదికలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి.

## ప్రజల ఆవేదన

అధికారుల నిర్లక్ష్యం వల్ల న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఒక చిన్న సమస్య కోసం ఫిర్యాదు చేస్తే, అధికారులు స్పందించకపోవడంతో కోర్టుకు వెళ్లాల్సి వచ్చింది” అని గార మండలానికి చెందిన ఒక బాధిత రైతు తన గోడును వెళ్లబోసుకున్నారు. ఈ పరిస్థితిపై జిల్లా అధికారులు తక్షణమే దృష్టి సారించాలి. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక సమీక్షలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులపై బాధ్యత మోపాలి. సకాలంలో నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే, ప్రజలకు న్యాయం మరింత ఆలస్యమై, ప్రభుత్వ పాలనపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది.

### శ్రీకాకుళం జిల్లాలో శాఖల వారీగా కోర్టు కేసుల బార్ గ్రాఫ్‌ను చూస్తే

| శాఖ | విచారణలో ఉన్నవి | పరిష్కరించినవి |
|---|---|---|
| ఉపాధి హామీ | 19 | 13 |
| సుడా | 19 | 04 |
| మున్సిపల్ శాఖలు | 60 | 20 |
| పంచాయతీ రాజ్ | 54 | 21 |
| పత్తి / సాగు | 08 | 05 |
| జలవనరులు | 30 | 15 |
| వ్యవసాయ | 08 | 05 |
| విద్యాశాఖ | 20 | 10 |
| ఆరోగ్య శాఖ | 12 | 08 |
| సంక్షేమ శాఖలు | 20 | 10 |
| మత్స్య శాఖ | 07 | 02 |
| కలెక్టర్ కార్యాలయం | 20 | 27 |
| పోలీసు శాఖ | 10 | 05 |
| ఇతర శాఖలు | 10 | 05 |

# ట్రాక్టర్ బోల్తా







* అక్కాతమ్ముడి దుర్మరణం
* తృటిలో తప్పించుకున్న మరో నలుగురు
* మృత్యువులోనూ వీడని బంధం
* కన్నీరుమున్నీరవుతున్న తల్లి
* లుకలాంలో విషాదం

**శ్రీకాకుళం క్రైం, జూలై 15 (వార్త):** నరసన్నపేట మండలం కామేశ్వరిపేట సమీపంలో మంగళవారం ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో లుకలాం గ్రామానికి చెందిన అక్కాతమ్ముడు చోడి లక్ష్మి(38), గొద్దు ఆదినారాయణ (35) మృతిచెందారు. డ్రైవర్‌తోపాటు మరో ముగ్గురు కూలీలు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. పోలీసులు, స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. లుకలాం గ్రామానికి చెందిన ఆదినారాయణ, లక్ష్మి, జి.బంగారమ్మ, అశోక్, లంక శ్రీనివాసరావు అనే కూలీలు వంట కలపను లోడు చేసేందుకుగాను మంగళవారం ట్రాక్టర్‌పై వెంకటాపురానికి బయలుదేరారు. ట్రాక్టర్‌ను స్వామి అనే డ్రైవర్ నడుపుతున్నాడు. ట్రాక్టర్ కొల్లవానిపేట రైల్వేగేటు దాటిన తరువాత కామేశ్వరిపేట గ్రామ సమీపంలోకి వెళ్లే సమయంలో ఒక్కసారిగా ఇంజన్ ముందు టైరు పంక్చరైంది. దీంతో ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు-రైల్వే మార్గానికి మధ్యలో ఉన్న చిన్నలోయలో బోల్తాపడింది. ట్రక్కు కింద చిక్కుకుని ఆదినారాయణ, ఇంజన్ కిందపడిన లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. బంగారమ్మ, అశోక్, శ్రీనివాసరావుతోపాటు డ్రైవర్ స్వామి ట్రాక్టర్ నుంచి బయటకు గెంతేయడంతో ప్రాణాలతో బయటపడ్డారు. అక్కాతమ్ముడు మృతితో తల్లి వరహాలమ్మ కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ఘటనా స్థలాన్ని పోలాకి ఎస్ఐ రంజిత్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తండ్రికి.. కూతురు తలకొరివి

**ఎల్‌ఎన్‌పేట, జూలై 15 (వార్త):** శ్యామలాపురంలో మంగళవారం తండ్రికి కుమార్తె తలకొరివి పెట్టిన ఘటన కన్నీరు తెప్పించింది. శ్యామలాపురానికి చెందిన ఇప్పిలి జగదీశ్వరరావు(49) ఆదివారం పాముకాటుకు గురై మృతి చెందాడు. జగదీశ్వరరావుకు భార్య భానుమతి, కుమార్తె లావణ్య ఉన్నారు. రెండేళ్ల కిందట కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కుమార్తెకు వివాహం కావడంతో భర్తతో లండన్‌లో ఉంటోంది. జగదీశ్వరరావు మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న లావణ్య భర్తతో సోమవారం రాత్రికి గ్రామానికి చేరుకుంది. మంగళవారం తండ్రి అంత్యక్రియలు నిర్వహించింది.



## అధిక సొమ్ముకు ఆశపడి..
# కటకటాలకు!

* కాశీబుగ్గలో గంజాయి ముఠా అరెస్టు
* 42 కేజీల గంజాయి స్వాధీనం
* వివరాలు వెల్లడించిన కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు

**పలాస, జూలై 15 (వార్త):** వారంతా ఒకే కుటుంబానికి చెందినవారు. వీరు ఒక అపార్టుమెంట్‌లో వంట మనుషులుగా చేస్తున్నారు. సులభంగా సొమ్ము సంపాదించాలన్న ఆశకు పోయి చివరికి కటకటాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. బిహార్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన గంజాయి స్మగ్లింగ్ ముఠాలోని ఐదుగురిని కాశీబుగ్గ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి వారి నుంచి 40 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావు తెలిపారు. మంగళవారం కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పి.సూర్యనారాయణతో కలిసి మీడియాతో మాట్లాడారు. బిహార్ రాష్ట్రం వైశాలి జిల్లాకు చెందిన ఆశా దేవి, అనితా దేవి, ఊహాదేవిలు ఒకే కుటుంబానికి చెందినవారు. వీరు పట్నాలో ఒక అపార్టుమెంట్‌లో వంట పని మనుషులుగా ఉన్నారు. వీరికి పింకీ అనే మహిళ ద్వారా శుభ్రరాత్, అంబాజీ గౌడులతో పరిచయం ఏర్పడింది. సులభంగా సొమ్ము సంపాదించాలన్న ఆశతో ఒడిశాలోని గంజాయిని కొనుగోలు చేసి బిహార్ , కేరళ రాష్ట్రాలకు తరలించేందుకు పథకం వేసుకున్నారు. ఈ క్రమంలో పలాస రైల్వే స్టేషన్‌లో పోలీసులకు పట్టు పడడంతో వారిని అరెస్టు చేసి పలాస కోర్టుకు తరలించామని డీఎస్పీ చెప్పారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ప్రతీ సాయిబాబా ఆలయంలో ఒకే పద్ధతి పాటించాలి

**పలాస, జులై 15 (వార్త):** ప్రపంచంలో ఉన్న ప్రతీ సాయిబాబా టెంపుల్ లో ఒకే పద్ధతి పాటించాలని లేఖ ద్వారా శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ షిరిడిగోరక్ష గాడిల్కర్ (ఐఏఎస్) తెలియజేశారని పలాస లోని శివాజీనగర్ షిరిడి సాయిబాబా మందిరం చైర్మన్ దువ్వాడ శ్రీధర్ (బాబా) సమాచారం వచ్చిందని మంగళవారం తెలిపారు.ప్రపంచంలో ఉన్న సాయి మందిరంలు,భక్తులు విపరీతంగా పెరుగుతున్న సందర్బంగా అందరి అభిప్రాయం ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతీ సాయిబాబా టెంపుల్ లో ఒకే పద్ధతి పాటిచాలని, ఒక నిర్ణయం తీసుకొని ప్రతీ టెంపుల్ లో ఉన్న ఒక సీనియర్ పూజారికి ట్రైనింగ్ ఇవ్వడానికి ఈనెల 20 తేది నుంచి26 వరకు షిరిడీ లో నిర్వహించడం మన అదృష్టం అని తెలిపారు. ఈ సందర్బంగా..షిరిడి సంస్థాన్ ట్రస్ట్ వారి నుండి రిజిస్టర్ పోస్ట్ ద్వారా పలాస లో ఉన్న మన షిరిడి సాయిబాబా మందిరంకు ఆహ్వానం రావడం ఆ విషయం ను పలాస పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేసినందుకు సంతోషిస్తున్నానన్నారు.

# పేదరిక నిర్మూలన కోసం పీ-4

**-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, జులై 15 (వార్త):** రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పి- 4 విధానాన్ని గ్రామ, వార్డు స్థాయిల్లో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, స్వర్ణ ఆంధ్ర ఏ2047 లక్ష్యాలలో భాగంగా ఈ నెలాఖరుకు బంగారు కుటుంబాల తుది జాబితాను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇంకా జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మేలు కలిగించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా 12 ప్రధాన అంశాలపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. బంగారు కుటుంబం, వైద్యం – ఆరోగ్యం, రైతులకు ఎరువుల పంపిణీ, రుణాల మంజూరు, వసతి గృహాలలో అదనపు సౌకర్యాలు, కోర్టు కేసులు తదితర అంశాలపై సమీక్ష జరిగింది. బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, రైతుల అవసరాలకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపాలిటీ అధికారులు నీటి నమూనాలను పరీక్షించి ఎప్పటికపుడు నివేదిక ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, ఆసుపత్రులు, బస్టాండ్లలో పారిశుధ్య నిర్వహణపై పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. పీజీ ఆర్ ఎస్ ద్వారా వచ్చే ప్రజా సమస్యలపై అధికారులు మరింత చురుకుగా స్పందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బంగారు కుటుంబం పథకం లక్ష్యాలను చేరుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాల నిర్మాణం, నిర్వహణ, వాటితో ఎరువు తయారీపై ప్రశ్నలు అడిగారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ సర్వేలో మంచి ఫలితాలు సాధించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలు పై ఆరా తీసిన కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు,ప్రత్యేక ఉప కలెక్టర్లు బి. పద్మావతి, జయదేవి, వివిధ శాఖల అధికారులు, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# ఆరు తులాల బంగారంతో మహిళ అరెస్టు



**పలాస, జులై 15 (వార్త):** పలాసకు చెందిన బంగారం బాధిత చోరీ కేసులో అనకాపల్లికి చెందిన పరుపల్లి దుర్గా (40)ను మంగళవారం అరెస్టు చేసినట్లు కాశీబుగ్గ డిఎస్పి వెంకట అప్పారావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చోరీకి పాల్పడిన ముద్దాయి నుంచి నాలుగున్నర తులాల స్టెప్ చేయను తులం న్నర నెక్లెస్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయి దుర్గ గతంలో కూడా శ్రీకాకుళం, గాజువాక, అనకాపల్లి టౌను రైల్వే స్టేషన్లో,చోడవరం, నెల్లిమర్ల లో చోరీలకు పాల్పడగా పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చిందని, అయినప్పటికీ ఆమె నేర ప్రవృత్తి మారలేదని డిఎస్పీ వివరించారు. ఈమె ఆటోల్లో బస్సుల్లో ప్రయాణిస్తూ వారితో మాటలు కలిపి వారి లగేజీ బ్యాగు జిప్పులు తొలగించి చోరీలు చేయడంలో దిట్టగా పేర్కొన్నారు. శ్రీకాకుళంలో ఆర్టీసీ బస్సు ఎక్కిన ఈమె పలాస వస్తు టెక్కల్లో బస్సు ఎక్కిన మరో ప్రయాణికురాలును మాటల్లో కలిపి ఆరు తులాలు బంగారం దొంగలించి కాశీబుగ్గ బస్టాండ్ లో దిగిపోయిందని వివరించారు సమావేశంలో డీఎస్పీ వెంకట అప్పారావు, సిఐ పి సూర్యనారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కామ్రేడ్ వీజీకే మూర్తి ఆశయసాధనకు కృషి చేయాలి

**కొత్తూరు, జులై 15 (వార్త):** సిఐటియు తొలి తరం నాయకుల్లో ఒకరైన కామ్రేడ్ విజీకే మూర్తి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యుడు బి. కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. కొత్తూరు మండలం భూతలగూడలో జరిగిన కామ్రేడ్ విజీకే మూర్తి 73వ జయంతి వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

విజీకే మూర్తి గారు తన జీవితాన్ని కార్మిక, గిరిజన, ప్రజా ఉద్యమా లకు అంకితం చేసిన వ్యక్తిగా వారు కొనియాడారు. ప్రభుత్వ నిర్బంధాలను లెక్కచేయకుండా ప్రజా ఉద్యమాల పట్ల ఆయన చూపిన నిబద్ధతను గుర్తుచేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కొండలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలు గిరిజనులకు ప్రమాదంగా మారుతున్నా యని విమర్శించారు. అలాగే, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు శ్రీకాకుళం జిల్లాలో ఐటిడిఏ (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ) ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఇప్పటికీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఐటిడిఏ లేకపోవడం వల్ల గిరిజన భూములు గిరిజనేతరుల చేతిలో పడిపోతున్నాయని, తప్పుడు పత్రాలతో భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. గిరిజనులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించక, తీవ్రమైన దోపిడీకి గురవుతున్నారని, దీనిపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమ ర్శించారు. విజీకే మూర్తి ఆశయాల సాధనకై సమరశీల పోరాటాలు చేయడమే ఆయనకు నివాళిగా నిలుస్తుందని వారు స్పష్టంగా చెప్పారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకుడు మోహన్ రావు అధ్యక్షతన, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోనారి, మోహన్ రావు, కొత్తూరు మండల సిపిఎం నాయకులు శిర్ల ప్రసాద్, గిరిజన సంఘ నాయకులు అప్పన్న, కుటుంబ సభ్యులు స్రవంతి, సుధాకర్, సూర్య కుమారి, సోమశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.వేడుకల అనంతరం సుమారు 50 గిరిజన కుటుంబాలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పెద్దఎత్తున పాల్గొన్నారు.






## నగరంపల్లి పాఠశాలకు ఇన్వర్టర్లు వితరణ

**పలాస, జులై 15 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలంలోని నగరంపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఈ నెలాఖరున ఉద్యోగవిరమణ చేయబోతున్న హనుమంతు కృష్ణారావు మాస్టారు పాఠశాలకు సుమారు నలభైఐదు వేలు విలువగల రెండు ఇన్వెర్టర్లు వితరణ చేసారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. హేమరావు ఆధ్వర్యంలో జరగగా ఉపాధ్యాయ సిబ్బంది రమణ, ఎర్రన్న, సోమేశ్వరరావు, కొయ్యల శ్రీనివాసరావు, నిర్మల, కాళిదాసు, కమలకుమారి, అప్పలరామయ్య, ఇంద్రసేన రావు, చంద్రశేఖర్, ఉత్తరకుమారి, ఉమారావు, యామిని, శ్రీదేవి, నారాయణ, విశ్వనాథం, నాంచారమ్మ, చిన్నారావు, సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు.

## అనాథ చిన్నారికి ఆర్థిక సాయం



**ఇచ్ఛాపురం, జులై 15 (వార్త):** అయ్యవారిపేట గ్రామానికి చెందిన దుర్గాసి మేఘన (13) ప్రమాదవశాతు తల్లి తండ్రులు కోల్పోయి అనాథ గా మిగిలింది. ఆ చిన్నారి ఆర్థిక పరిస్థితి తెలిసికొని. తేలుకుంచి గ్రామం (యువ భారత్ సేవా పౌండేషన్ )ద్వారా అ చిన్నారికి 10,000 రూపాయలు ఆర్థికంగా సహాయం అందించారు.

## బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు




**శ్రీకాకుళం, జులై 15 (వార్త):** రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారత ఎన్నికల సంఘం – ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు మంగళవారం శ్రీకాకుళం నియోజక వర్గంలో వున్న పోలింగ్ కేంద్రం 151 నుంచి 200 వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ ( ఎలక్టోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమము రెవిన్యూ గెస్ట్ హౌస్ లో సమావేశ మందిరంలో నిర్వహిచివున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఓటర్లు జాబితా పై, క్లెయిమ్స్ పై, బి ఎల్ ఓ అప్లికేషన్, ఈ సి ఐ వెబ్సైటు పై అవగాహనా శిక్షణా ఇవ్వడం జరిగింది. అలాగే బూత్ లెవెల్ అధికారులకు ఆన్లైన్ లో ఈసీఐ వారి ద్వారా , పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ లో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్, జి. కె. శ్రీనివాసరావు, జానికి, రాజశేఖర్, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు

## మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ఎల్ఎన్ పేట, జులై 15 (వార్త):** లక్ష్మీనర్సు పేట గ్రామంలో గల మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో “మా కా నామ్ ఏక్ పేడ్”కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేసిన మొక్కలు ను విద్యార్థి -విద్యార్థినీల తల్లిదండ్రులు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రమా దేవిబీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతబీ సామాజిక వేత్తబీ లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్పర్సన్‌బీదివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడుబీ సక్షం జిల్లా కన్వీనర్‌బీ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి లయన్.డా.ఎం.కె.మిశ్రోబీ ఉపాధ్యాయులు ఎన్.రామారావుబీపి.లక్ష్మణరావుబీటి.ఉపేంద్ర లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణం పరిరక్షణ చేసుకోవచ్చునని అందుకోసం ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి అని తెలిపారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా మాతల గాంధీ







**కొత్తూరు, జులై 15 (వార్త):** బలద గ్రామానికి చెందిన మాతల గాంధీని కొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) అధ్యక్షునిగా నియమించారు. ఆయన గతంలో కొత్తూరు మండల టీడీపీ అధ్యక్షుడిగా కూడా సేవలందించారు. పీఏసీఎస్ డైరెక్టర్లుగా టీడీపీ యువ నాయకులు చోడవరపు రాము (కొత్తూరు గ్రామం), అరుబోలు దశరథ (మెట్టూరు గ్రామం)ను నియమించారు. ఈ సందర్భంగా మాతల గాంధీ, డైరెక్టర్లు రాము, దశరథలు మాట్లాడుతూ తమ మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు గారికి మనఃపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మాకు గుర్తించి మాపై నమ్మకముంచి మాకు అప్పజెప్పిన ఈ పదవులను ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా పనిచేస్తాము" అని పేర్కొన్నారు.



## అధైర్య పడవద్దు.. ఆదుకుంటాం

**పోలాకి, జులై 15 (వార్త):** అధైర్య పడవద్దు అన్ని విధాలుగా అండగా ఉంటామని శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి అన్నారు.. మబగాం స్వగృహంలో సారవకోట గ్రామానికి చెందిన గొట్టి ఈశ్వరమ్మకు హార్ట్ సర్జరీ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.60,713/- ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేసిన చెక్కును మంగళవారం ఆయన అందజేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయన్నారు.

## శాస్త్రీయ పద్ధతులపై అవగాహన ఉండాలి



**ఇచ్ఛాపురం, జులై 15 (వార్త):** మసాకపురం, అరకభద్ర గ్రామాలలో మంగళ వారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అజయ్‌కుమార్ శాస్త్రీయ పద్ధతులపై రైతులకు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించడమేగాక సాగుకు అవసరమైన నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జులు వెంకటేష్, దీక్షిత్, గ్రామ వ్యవ సాయ సిబ్బంది, మహిళా రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెప్మా ఆర్.పిలకు ట్యాబ్‌లు అందజేత




**పలాస, జులై 15 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో వని చేస్తున్న ఆర్.పిలకు, పారిశుధ్య కార్మికులకు పనిముట్లును పలాసఎమ్మెల్యే గౌతు శిరీషా మంగళవారం ట్యాబ్ లు వంపిణీ చేశారు. వబ్లిక్ హెల్త్ వర్కర్లకు పుష్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మ మాట్లాడుతూ మెప్మా ఆర్.పిలు ట్యాబ్ లు వినియోగించుకొని సాంకేతిక నైపుణ్యత పెంచుకొని సంఘం సభ్యులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అదే విధంగా పబ్లిక్ హెల్త్ వర్కర్లు మున్సిపాలిటీ అందిస్తున్న పరికరాలను సక్రమంగా వినియోగించుకొని పలాసను సుందర పలాసగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, ఎఎంసి చైర్మన్ ముల్లా శ్రీనివాసరావు, నాయకులు టి.విట్టల్, లొడగల కామేశ్వరరావు, గురిటీ సూర్యనారా యణ, బడ్డ నాగరాజు, గాలి కృష్ణారావు, అంబటి కృష్ణమూర్తి, సప్ప నవీన్, కమిషనర్ నడిపేన రామారావు, సీటి మిషన్ మేనేజర్ మోహన్ లు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ఇచ్ఛాపురం, జులై 15 (వార్త):** పురుషోత్తపురం ఏ పి మోడల్ స్కూల్ విద్యార్థులు విశాఖపట్నం గీతం యూనివర్సిటీ లో జరిగిన అమెజాన్ పోటీల్లో విజేతలుగా నిలిచారు. దీపక్ కుమార్, జాహ్నవి, హేమలత లు హ్యాక్ టు ఫ్యూచర్ అనే పోటీల్లో జోనల్ స్థాయి లో ప్రథమ స్థానం లో నిలిచారు. బెంగుళూరు లో జరగనున్న పోటీల కు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపాల్ వైకుంఠ రావు, ట్రైనర్ ఉమా శంకర్ లను అభినందించారు.




## త్వరలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు

**పలాస, జులై 15 (వార్త):** టిడ్కో లబ్ధిదారులందరికీ త్వరలో టిడ్కో ఇళ్లను అందజేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ స్పష్టం చేశారు. పలాస మండలం రామకృష్ణాపురం సమీపంలో నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను వారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ ఇళ్ల కోసం డీ డీలు చెల్లించిన లబ్ధిదారులందరికీ ఇళ్లు



ఖచ్చితంగా ఇస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు బులుగు రంగులు పూసిందే తప్ప లబ్ధిదారులకు అందజేయలేదని అసహనం వ్యక్తం చేశారు. తమ అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకు కొంతమందికి జగనన్న కోలనీల్లో సెంటు స్థలాలు కేటాయించారని పేర్కొన్నారు. వారికి మళ్లీ టిడ్కో ఇళ్లను అందజేసేందుకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. మిగిలిన లబ్ధిదారులందరికీ ఇళ్లను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, ఏఎంసి చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, పీరుకట్ల విటల్, గాలి కృష్ణారావు, వారితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జులై 15 (వార్త):** టిడ్కో లబ్ధిదారులకు సంక్రాంతి లోగా ఇళ్లపంపిణీ చేస్తామని రాష్ట్ర టిడ్కో



చైర్మన్ అజయ్ కుమార్ అన్నారు. ఆయన మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ తో కలిసి ఏ ఎస్ పేట టిడ్కో ఇళ్లు పరిశీలించారు. 816 ఇళ్లు మంజూరు కాగా 187 ఇళ్లు నిర్మాణం పూర్తి అయిందని అన్నారు. లబ్ధిదారులకు మురికి వాడ లో స్థలాలు ఇచ్చారని డి డి లు చెల్లించిన వారందరికీ ఇళ్లు అందజేస్తామని అన్నారు. సి సి కెమెరా లు, రేషన్ డిపో లు, బస్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం






**శ్రీకాకుళం, జులై 15 (వార్త):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖకు చెందిన మేరా యువ భారత్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం స్కిల్స్ హబ్ హాలులో ప్రపంచ యువ నైపుణ్య దినోత్స వం మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ వై. రామ మోహన రావు మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ఈ దినోత్సవం ద్వారా, యువతకు నైపుణ్యాలు అందించ డం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం, వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, యువతను శక్తివంతం చేయడం, భవిష్యత్‌కు మెరుగైన దారి చూపించడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అతిథులుగా పాల్గొన్న జిల్లా ఉపాధి కల్పనాధికారి కె. సుధ, మేరా యువ భారత్ (డిప్యూటీ డైరెక్టర్ కె. వెంకట్ ఉజ్వల్, సెట్రశ్రీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వి.వి. అప్పలనాయుడు, సీనియర్ వృత్తి నిపుణులు సిహెచ్. సుబ్బిరెడ్డి యువతతో నేరుగా సంభాషిస్తూ, నైపుణ్యాల ప్రాముఖ్యత, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి అవకాశాల గురించి చర్చించారు. ప్రస్తుత యుగంలో టెక్నికల్ మరియు వృత్తిపరమైన నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరిస్తూ, యువత తద్వారా భవిష్యత్తులో స్థిరత సాధించవచ్చని ఎన్ వై కె డిడి వివరించారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ గణాంకధికారి, సహాయకుడు, వాలంటీర్లు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జులై 15 (వార్త):** ఈదుపురం గ్రామం బెహర వీధి లో యువకులుకి ప్రపంచ యూత్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. హంగర్ బెహరా ఆధ్వర్యంలో కార్యక్రమం లో పాల్గొన్నారు.

## అవాస్తవాలను వాస్తవాలుగా నిరూపించడం వైసీపీకే సాధ్యం

**- కూటమి ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం**

**- నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో**

**టీడీపీ నగర నాయకులు**

**శ్రీకాకుళం, జులై 15 (వార్త):** అవాస్తవాలను, వాస్తవాలుగా చిత్రీకరించటం, నిరూపించటం ఒక్క వైసిపికె సాధ్యమని, అది వెన్నతో పెట్టిన విద్యని, శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో టీడీపీ నగర నాయకులు తెలిపారు. స్థానిక ఎనభై అడుగుల కూడలి దారిలోగల టీడీపీ పార్టీ కార్యాలయంలో శ్రీకాకుళం నగర, రూరల్ మండల స్థాయి, గార టీడీపీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాట్లాడుతూ శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ పై చేసిన ఆరోపణలు అవాస్తవమని, ఆయన విజన్, అభివృద్ధిని, ప్రజాభిమానంను చూసి, తట్టుకోలేక ఆరోపణలు చేయటం సరికాదన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూడలేక శంకర్ పై బురదజల్లి, రెచ్చగొడుతున్నారని, బెదరని, పట్టించుకోని శంకర్ వాటన్నిటికి దూరంగా ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమౌతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలతోనే ఎమ్మెల్యే శంకర్ ప్రజాభిమానాలు పొందారని, మొన్న జరిగిన వైసిపి సమావేశంలో నగర నాయకులు ఇది కూటమి ప్రభుత్వం కాదని అనటం హాస్యాస్పదమని, అదే కూటమిపై నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్న విషయం వైసిపి శ్రీకాకుళం నాయకులు మరిచిపోయారన్నారు. అందులోనూ ఏభై వేల మెజారిటీతో గెలుపొంది ప్రజాభిమానం పొందారని మాజీ కౌన్సెలర్ పాండ్రంకి. శంకర్ అన్నారు. వాస్తవాలేంటో, అవాస్తవాలేంటో ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలకోసం పరితపించే వ్యక్తి శంకర్ అని, రెండు సంవత్సరాల పాటు అన్న క్యాంటీన్ నడిపిన చరిత్ర ఎమ్మెల్యే శంకరన్నదని రూరల్ మండలాధ్యక్షులు మూకళ్ళ.శ్రీనివాస్ అన్నారు. ప్రజా దర్బార్ పేరుతో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడని, గడిచినఏడాదిలో నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపారని, ఎప్పుడు చూసినా ప్రజలవద్దకు వెళ్లి, సమస్యలను తెలుసుకునేవారని నగర అధ్యక్షులు మాదారపు. వెంకటేష్ అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు గొండు.మూర్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ విలువలు కలిగిన వ్యక్తని, కూటమి ప్రభుత్వం ఎప్పుడు కూడా ప్రజా సంక్షేయమే ధ్యేయంగా పనిచేస్తుందని, అటువంటి కూటమి ప్రభుత్వంలో మన నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తున్న నాయకుడు పై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. టీడీపీలో కొంత మంది వ్యతిరేక వర్గం ఎమ్మెల్యే శంకర్ పై బురద జల్లుతున్నారని అటువంటి వారిపై పార్టీ క్రమ శిక్షణా చర్యలు తప్పవని, కూటమి ప్రభుత్వం, ప్రజాప్రభుత్వమని, టీడీపీ శింతు. సుధాకర్ అన్నారు. బిఆర్ఆర్. వంశధార ప్రాజెక్ట్ గత టీడీపీ హయాంలో ప్రభుత్వం చేసిన ఖర్చు ఒక వెయ్యి, రెండు వందల పదమూడు కోట్లని, వైసిపి హయాంలో కేవలం రెండు వందల ముప్పైమూడు కోట్లు పెట్టి, ఈ రోజు వైసిపి, వంశధార ప్రాజెక్ట్ కోసం మాట్లాడటం విడ్డూరమన్నారు.

ఈ సమావేశంలో రూరల్ మండల టీడీపీ నాయకులు, నగర నాయకులు, బిసి సెల్ అధ్యక్షులు ఉంగటి . రమణ మూర్తి, రమణ మాదిగ, చిట్టి. నాగభూషణ్, పెద్దబాబు, కావాలి సుశీల, మైలపల్లి. నరసింహ మూర్తి, అంబటి లక్ష్మి రాజ్యం, అంధవరపు. సంతోష్, కళ్యాణ్, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రారంభం

**-నరసన్నపేటలో పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డీఆర్ఓ వెంకటేశ్వరరావు**

**శ్రీకాకుళం, జులై 15 (వార్త):** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహిస్తున్న లెక్చరర్ పోస్టుల రాత పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మూడు నోటిఫికేషన్ల ద్వారా వివిధ లెక్చరర్ పోస్టుల భర్తీకి ఈ పరీక్షలు జరుగుతున్నాయి. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని కోర్ టెక్నాలజీస్ పరీక్షా కేంద్రంలో ఉదయం 8 గంటలకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష ప్రారంభమైంది. పరీక్షా కేంద్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు పరిశీలించగా, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరపున అసిస్టెంట్ సెక్రటరీ ఏ. కృష్ణవేణి, సెక్షన్ అధికారి ఎం. అమ్మాజీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేంద్రంలో ఏర్పాటు చేసిన సాంకేతిక సదుపాయాలు, సీసీ కెమెరా పర్యవేక్షణ, అభ్యర్థుల బయోమెట్రిక్ ధ్రువీకరణ వంటి అంశాలను పరిశీలించారు. మంగళవారం నిర్వహించిన పరీక్షకు మొత్తం 148 మంది అభ్యర్థులు హాజరవ్వాల్సి ఉండగా, అందులో 95 మంది హాజరయ్యారు, 53 మంది గైర్హాజరయ్యారు. అధికారులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరగేలా పకడ్బందీ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. పరీక్షలు ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

# అధ్వానంగా బొత్తాడసింగి- సరడాం రోడ్డు

**(ఎల్ఎన్ పేట /హిరమండలం)**

ఎల్ ఎన్ పేట మండలం బొత్తాడసింగి, ఎఫ్ డి పేట, సరడాం గ్రామానికి వెళ్లే రహదారి చాలా అధ్వానంగా మారింది. తారు రహదారి రాళ్లు తేలి పెద్ద పెద్ద గుంతలుగా మారడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం హయాం నుంచే ఎన్నో ఫిర్యాదులు చేసినప్పటికీ నేటికీ రహదారి పరిష్కారం పరిష్కారం అయ్యే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు కలుగజేసుకొని రోడ్లు మరమ్మ తులు చేయాలని కోరుతున్నారు.





## సారాతో పట్టుబడిన ముగ్గురిపై కేసు నమోదు

**మందస, జులై 15(వార్త):** మందస మండలంలోని పిడిమండస గ్రామంలో దాడులు నిర్వహించి, కద్దాల రాజారావు అనే వ్యక్తి నుంచి 40 లీటర్లు నాటుసారా స్వాధీన పరచుకొని కేసు నమోదు చేశామని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సోంపేట సీఐ జి.వి.రమణ చెప్పారు. అదేవిధంగా కంచిలి మండలంలోని భువనాపురం గ్రామ%శీ% దాడులు చేసి సుమిత్రనాయకో అనే మహిళ నుంచి 10 లీటర్లు, జన్నాఘాయి గ్రామంలో నల్ల హరిబందు నుంచి 8మద్యం సీసాలు సాధీనం నాటుసారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇద్దరిపై కూడా కేసులు నమోదు చేయడం జరిగిందని, సోంపేట కోర్టులో హాజరు పరచగా 14రోజులు రిమాండ్ విధించటం అయిందన్నారు. ఈ దాడుల్లో సోంపేట ఎక్సైజ్ సిఐ జి.వి.రమణ, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, పలాస టాస్క్ ఫోర్సు పాల్గొన్నారు. నాటుసారాకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే 9440902358 ఫోన్ నంబర్ కి తెలియజేయాలని కోరారు. దాడులలో సోంపేట ఎక్సైజ్ సి.ఐ జి.వి. రమణ, ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ శ్రీనివాస్, టాస్కోర్స్ సి.ఐ. మధుకుమార్ సిబ్బంది మార్కారావు, అరుణ్, ఉమాపతి పాల్గొన్నారు.

# గిరిపుత్రుల సమస్యల పరిష్కారానికి కృషి

## -ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు



**శ్రీకాకుళం, జులై 15 (వార్త):** విద్యార్థులు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన కమీషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు తెలిపారు. మంగళవారం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరగతి గదులకు వెళ్లి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, అందులో గిరిజన హక్కులు గూర్చి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు కావలసిన అవసరాలను కమీషన్ తీరుస్తుందన్నారు. ఇంగ్లీషు పదాలపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి జాబులు రాబట్టారు. భోజనాలు ఎలా ఉన్నాయని ఆయన అడుగగా బాగా ఉన్నాయని విద్యార్థులు చెప్పగా నిజం చెప్పాలని కమీషన్ చైర్మన్ అడుగగా బాగా ఉన్నాయని విద్యార్థులు చెప్పారు. దుప్పట్లు ఉన్నాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు. అందరూ బాగా చదువుకోవాలని, తాను బాగా చదువుకొని డాక్టర్, ఎంపి అయ్యానని విద్యార్థులకు చెప్పారు. తరగతిలో ఏమైనా డౌట్స్ ఉంటే మాస్టారులకు డౌట్లు అడిగి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులుచే పద్యాలు అప్పజెప్పించి వాటి అర్థాలను తెలుసుకోవాలన్నారు. ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని తెలిపారు. జిల్లాలో ఉన్న ఆశ్రమ పాఠశాలు సందర్శించేందుకు జిల్లాకు రావడమైనదన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, వారి బాగోగులు తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. గత యేడాది పదవ తరగతి ఉత్తీర్ణత శత శాతం సాధించగా ఈ యేడాది కూడా శత శాతం ఉత్తీర్ణత సాదించాలని తెలిపారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం 150 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని, 3 నుండి 10 వరకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా మిత్ర కిట్లు అందించడమైనదన్నారు. గిరిజన సంక్షేమ శాఖ విజయవాడ వారు ఉచితంగా ప్లేటు, గ్లాసు, పెన్ను, స్కెచ్ పెన్లు సరఫరా చేసినట్లు వివరించారు. నాగావళి, వంశధార, మహేంద్రతనయ, స్వర్ణముఖి నదుల పేరుతో నాలుగు హౌస్ లుగా విభజించి ప్రతీ శనివారం సామాజిక దృక్పథం ఉన్న అంశాలపై పోటీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఉండే ఎస్సీ, ఎస్టీ పోస్టు మెట్రిక్ హాస్టల్స్ రెండు, ప్రీ మెట్రిక్ రెండు హాస్టల్స్, బి.సి. హాస్టల్స్ కు విద్యార్థులు వెళ్లేందుకు 150 మీటర్లు రహదారి, కాలువలు నిర్మించాలని కమీషన్ ను ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాసరావు కోరారు. వర్షా కాలంలో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు కమీషన్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు అన్నాదొర, ఎటిడబ్ల్యూఓ మల్లిఖార్జునరావు, పాఠక్, తదితరులు పాల్గొన్నారు.



**మందస, జులై 15(వార్త):** గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిపుత్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని చెపారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజనులు, ఆదివాసీ, గిరిజన సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఆయనకు వినతులను అందజేశారు. అనంతరం ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు అందజేసిన వినతి పత్రాలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. గిరిజన గ్రామాల్లో గిరిజనులు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు సవర జగన్నాయకులు, గేదెల రమణమూర్తి, లక్ష్మీనారాయణ, రాంబాబు, ఎస్.హేమలత, సవర ధర్మారావు, సవర జగన్, సవర నరసింహులు, చౌదరి లక్ష్మీనారాయణ, సవర నీలకంఠం తదితరులు గిరిజన కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావుకు వినతి పత్రాలు అందజేసి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో మొబైల్ ఫోన్ సౌకర్యాలు లేవని, దీనివలన అత్యవసర సమయాల్లో ఫోన్లు పలకక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, కనుక సెల్ టవర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘ నాయకుడు సవర సీతారాం కోరారు. కార్యక్రమంలో పలాస ఆర్డీఓ వెంకటేష్, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, సీతంపేట డిప్యూటీ డైరెక్టర్ అన్నెపు దొర, మందస తహసీల్దార్ మిస్క శ్రీకాంత్, ఎంపీడీఓ వై.వెంకటరమణ, పలు శాఖల ఉద్యోగులు, గిరిజన గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర రావుకు ఉద్యోగులు, గిరిజన సంఘాల నాయకులు స్వాగతం పలికారు.

## రికార్డులు సక్రమంగా నిర్వహించాలి



**మెళియాపుట్టి, జులై 15 (వార్త):** ఉద్యోగ నిర్వహణలో భాగంగా రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలని పశుసంవర్ధక శాఖ టెక్కలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ నరసింహం అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు అవ్వాలని టెక్కలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ నరసింహం అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో గల పశువైద్యశాలను వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం నాడు సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డుల నిర్వహణ, వైద్యసేవలు, మందుల నిలువలు తదితర వాటిని తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచనలు అందించారు. పశువులకు సంబంధించి ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియజేయాలన్నారు. ఆయనతోపాటు వైద్యులు అనిల్ కుమార్, సిబ్బంది గణపతి రావు తదితరులున్నారు.

## అమలు కానీ హామీలు ఇవ్వడం బాబుకే సాధ్యం

**మెళియాపుట్టి, జులై 15 (వార్త):** అమలు కాని హామీలు ఇవ్వడం, అన్ని వర్గాల ప్రజలకు మోసం చేయడం ముఖ్యమంత్రి ఒక్క చంద్రబాబునాయుడుకే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మెళియాపుట్టి మండల పరిధిలో గల ముకుందాపురం గ్రామంలో బాబుషూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని మంగళవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా రైతులు,మహిళలు, ఇలా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారన్నారు. ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలను కాదని వాటిని రద్దుచేసి ప్రజలకు రేషన్ డిపోలకు వెళ్లి సరుకులు తీసుకోమనడం అన్యాయం కాదా అని, ఎత్తైన కొండల్లో నివసించే గిరిజనులు రేషన్ సరుకుల కొరకు చాలా దూరం కాలినడకను వచ్చి సరుకులను పట్టుకు వెళ్తూ అవస్థలు పడుతున్నారని అనేక అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపీపీ రానా ఈశ్వరమ్మ, బైపోతు ఉదయ్ కుమార్, మండల కన్వీనర్ పోలాకి జైమినిరావు, సర్పంచ్లు భాస్కరరావు, రామచంద్ర మజ్జి, జమ్మయ్య, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన



**పలాస, జులై 15 (వార్త):** పలాస మున్సిపాలిటీ 22 వ వార్డు లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే గౌతు శిరిష. మంగళవారం కౌన్సిలర్ జ్యోతి కృష్ణ నాయక్ ఆద్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరుని అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ స్పందిస్తూ అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంచి పాలన అందిస్తున్నారని, గత ప్రభుత్వం ఐదేళ్లుగా మా వార్డు లో ఒక్క పని అంటే ఒక్క పని చేయలేదని, మీరు వచ్చాకనే మా వార్డు కు మంచినీటి కొరతలేకుండా వస్తుందని, తల్లికి వందనం వచ్చిందని, విధిలో పరిశుభ్రం చెత్త లేకుండా ఉందని ప్రభుత్వ పనితీరు బాగుందని. ఎమ్మెల్యే గౌతు శిరిషకు వివరించారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546